మంత్రి కొండా సురేఖకు సిద్దిపేట చేనేత చీర బహూకరణ

కొండా సురేఖ్‌కు చేనత చీరను బహుకరిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త: దేవాదాయ,ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు హైదారా బాద్‌లోని ఆమె స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ మాజీ అధ్యక్షులు జి.శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో సోమవారం సిద్దిపేట చేనేత చీరను బహుకరించారు. అనంతరం అమెను శాలువా తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి ప్రతినిధులు సామల రాజేశం, సామల సంతోష్ తదితరులు ఉన్నారు.

రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయొద్దు

సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, నవంబరు 4, ప్రభాతవార్త : రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనాదారులు రాత్రి సమయంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సీపీ డాక్టర్ అనురాధ అన్నారు. సోమ వారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం అరబెట్టడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్లకవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడంవల్ల అది గమనించని వాహనాదారులు ధాన్యం కుప్పకు తగిలి చనిపోవడం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ధాన్యం అరబెట్టకుండా పోలీసు అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా రోడ్లపై నిర్లక్ష్యం ధాన్యం ఆరబెడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు జిల్లాలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను

సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సహించే దిలేదన్నారు.కార్యక్రమంలో డిఆర్వో నాగ రాజమ్మ,డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్యా, వివిధశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 46 ఫిర్యాదుల స్వీకరణ

-అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

ప్రజావాణిలో ఫిర్యాదులు అందుకుంటున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో 46 ధరఖాస్తులు స్వీకరించినట్లు అద నపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం సంగారెడ్డిలో ఐసిసి కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణిలో 46 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, వాటిని పరిష్కరించడం తప్పనిసరని అధికారులకు సూచించారు. వచ్చిన ధరఖాస్తులను శాఖలపరంగా ప్రతినిధులైన అధికారు లకు అందచేయాలని, పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించా లన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ పద్మజా రాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో పక డ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణపై సంబంధితశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. జిల్లాలో 37 సెంటర్లలో 13,408 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్ష రాయనున్నారని తెలిపారు. మూడు పేపర్లు ఈనెల 7న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు జనరల్ స్టడీస్‌అండ్‌జనరల్ అబిలిటి పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హిస్టరీ పోలిటి-సోసైటీ పేపర్-2 నిర్వహించడం జరుగుతుందన్నారు. 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు ఎకానమీ డెవలప్ మెంట్ పేపర్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆదేశించారు. అభ్యర్థులకు మొబైల్ ఫోన్‌లకు అనుమతిలేదన్నారు. ఎలాంటి ఎలక్ట్రికల్ సామాగ్రి తీసుకరావద్దన్నారు. 16,17,18వ తేదీల లో కరెంటు కోతలులేకుండా చూడాలన్నారు. ఆర్టీసి అధికారులు స్పెషల్ బస్సులను నడుపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో టిజిపిఎస్‌సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

రెండు రోజుల్లో ధాన్యం తూకం వేయకపోతే

మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిని దిగ్బంధం చేస్తాం

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

కొల్చారం, నవంబరు 4 ప్రభాతవార్త: రెండురోజుల్లో ధాన్యం తూకం వేయకపోతే మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిని దిగ్బంధం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. సోమవా రం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడం, అకాల వర్షాలు పడడంతో రైతులు చాలా భయాందోళనకు గురవుతూ చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోతే మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ రోడ్డును దిగ్బంధం చేస్తామన్నారు. కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, రైతులు దేవయ్య, లక్ష్మయ్య, భూమయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 4 ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ త్వరితగతిన అందజేయాలన్నారు. సోమవారం మెదక్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లు, మిల్లర్స్ అండర్ టేకింగ్, డిఫాల్ట్ మిల్లుల సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లాలో రైతులు కొనుగోలు సమస్యలతో ఎటువంటి ఇబ్బం దులు పడకూడదని, రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ త్వరితగతిన సబ్మిట్ చేసి ధాన్యం దిగుమతి చేసు కోవాలని తెలిపారు. లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం మన జిల్లాలో దిగుమతి సాధ్యం కాదు కాబట్టి బయట జిల్లాలకు పంపించేలా అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత కమీషనర్‌తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకు ముందు డిఫాల్ట్ మిల్లులకు సంబంధించి ఆన్ ఫాల్ట్ బియ్యం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని, 25శాతం బ్యాంకు గ్యారెంటీ ఇప్పించాలని మంత్రికి ఈ సమావేశంలో మిల్లర్లు వినతిపత్రం సమర్పిం చారు.మంత్రి 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇచ్చేలా సంబంధిత నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు, అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పౌర సరఫ రాల అధికారులు, డీఎం సివిల్ సప్లై హరికృష్ణ, డీఎస్‌వో సురేష్ రెడ్డి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న కలబ్‌గూరు పంచాయతీ కార్మికులు

నాలుగు నెలల బకాయి జీతాలు చెల్లించండి

-కలెక్టర్‌కు కలబ్‌గూరు కార్మికుల వినతి

సంగారెడ్డి, నవంబరు 4, ప్రభాతవార్త: 4 మాసాలుగా జీతాలు అందక పస్తులుంటున్నామని మండల పరిధిలోని కలబ్‌గూరు పంచాయతీ కార్మికులు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పంచాయతీలో నిత్యం పనులు చేపడు తున్నా తమకు రావాల్సిన జీతాలు అందించకపోతుండటంతో కుటుంబ సభ్యుల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దీనావస్థ పట్ల కరుణించి రావాల్సిన 4 నెలల బకాయి జీతాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి చేశారు.

పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

-ప్రజావాణిలో బికెఎస్ వినతి

సంగారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న బీకేఎస్ నాయకులు

చౌటకూరు, నవంబరు 4, ప్రభాతవార్త: పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్(బీకేఎస్) జిల్లా అధ్యక్షుడు పి. నరసింహా రెడ్డి కోరారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు బికెఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లా డుతూ అకాల వర్షాలు కురుస్తుండటంతో కోతకు వచ్చిన వరి పంట, తీసేం దుకు సిద్ధంగా ఉన్న పత్తి పంట దిగుబడి లేక రైతులు ఆందోళన చెందుతు న్నారన్నారు. పత్తి,ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా కొనుగోళ్లు మాత్రం ప్రారంభించలేదని విచారం వ్యక్తం చేశారు. పత్తి పంట పూర్తిగా తీయడానికి వచ్చిందని, అకాల వర్షాలకు దెబ్బతిని రంగు మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబరు 14న జిల్లా కలెక్టర్ సమక్షంలో చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు రైతులతో సమావేశం నిర్వహించినప్పటికి మద్దతు ధరప్రకటించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులను ఆదుకునేందుకు సహకరించాలన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ మొదలైనా రైతు భరోసాపై ప్రభుత్వం నోరువిప్ప డం లేదని విచారం వ్యక్తం చేశారు. ఎకరాకు రూ. 15 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమచేస్తామని హామిచేసిన కాంగ్రెస్ తన హామిని నిలబెట్టుకోవాలని సూచించారు. ఆంక్షలు లేకుండా రైతులందరికి 2 లక్షల రూపాయల పంట రుణాలను వెంటనే మాఫీచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బికెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు పి కృష్ణారెడ్డి, నాయకులు యాదగిరిరెడ్డి, రామాగౌడ్, మొగులయ్య, వీరప్ప పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ వ్యవసాయ సహకార సంఘం భవనం ప్రారంభం

కౌడిపల్లి, నవంబరు 4, ప్రభాతవార్త: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామ గేట్ 765డి జాతీయ రహదారి పక్కన రూ. 54 లక్షలతో నూతనంగా నిర్మించిన మహ మ్మద్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం నూతన భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, బిజెపి ఎంపి రఘునందన్ రావు, బిఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం కౌడిపల్లిలో జూనియర్ కళాశాల విద్యా ర్థులు మంత్రిని కలిసి కళాశాల భవనంలో రెండు పద్ధతిలో జూనియర్, డిగ్రీ కళాశాల విద్యాభోదన చేయకుండా చూడాలని వేడుకున్నారు. నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపి రఘు నందన్‌రావు చేతుల మీదుగా చైర్మన్ మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు రైతులకు సన్నరకంకు కాకుండా రెండు రకాలకు రూ. 500 బోనస్ చెల్లించుతూ, తడిసిన, ముక్కిన విత్తులేకుండా వరి కోనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పిసిసి జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజీరెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీఓ మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, బిజెపి మండల అధ్యక్షుడు రాఖేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేం దర్, జల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ, మూడు పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, రైతులు, సొసైటీ సిఈఓ దుర్గయ్య గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సొసైటీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్‌రాజనర్సింహ, ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే


ఎమ్మెల్యే రోహిత్ రావుకు పూలమొక్కను అందజేస్తున్న అదనపు కలెక్టర్

మెదక్ ఎమ్మెల్యేను కలిసిన అదనపు కలెక్టర్

మెదక్ రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్ సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందేలా పాలన అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదనపు కలెక్టర్‌కు సూచించారు.

దీపాల కాంతులలో శ్రీలక్ష్మీనృసింహుడు

వర్గల్, నవంబరు 4 (ప్రభాతవార్త): వర్గల్ మండలంలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభు త్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆదేశాలమేరకు దేవాలయంలో ప్రతినిత్యం వెయ్యి ఎనిమిది దీపాలు వెలిగిం చటానికి అనుమతించడంతో మహిళ భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. కార్యక్రమంలో భక్తులకు తాంబూలం, కనుము, గాజులు, తమలపాకులు, కుంకుమ, పసుపు, పండ్లు ఇవ్వడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుధాకర్, పాండు, నర్సింలు, అర్చకులు రమేష్‌శర్మ, హరిప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

దీపోత్సవ కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సమాజాన్ని చైతన్యపరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 4 ప్రభాతవార్త: సమాజాన్ని చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం అని, ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.సోమవారం మెదక్ పట్టణం లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రాష్ట్ర గ్రంథా లయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మెదక్ గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసినిరెడ్డిచే ప్రమాణ స్వీకా రం చేయించారు.మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమా నికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, డీపీసీ కార్యదర్శి సుప్రభాతరావు, సంబంధిత అధికారులతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ముందుగా గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసినిరెడ్డి మంత్రి సమక్షం లో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో మంత్రి, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డికి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమా జానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీలేనన్నారు. ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి మంచి పుస్తకాలను చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. మన చరిత్రను, త్యాగధనుల చరిత్రను పిల్లలకు తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా గ్రంథా లయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గ తున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యా వంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు, సమ స్యలు తెలుసుకున్నారని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు మాట్లా డుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాల యాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసనిరెడ్డి ఆధ్వర్యంలో గ్రం థాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహ కరాలు అందిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రి సలహాలు, సూచనలలో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న చిలుముల సుహాసిని రెడ్డి, చిత్రంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే రోహిత్‌రావు తదితరులు

సుహాసినిరెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కొల్చారం, నవంబరు 4 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసినిరెడ్డి మెదక్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి భారీగా తరలివెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో చిలుముల సుహాసినిరెడ్డిని శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు గజిని వెంకట్‌గౌడ్, ఎస్ఎస్సీ జిల్లా కార్య దర్శి మారెల్లి అనిల్‌కుమార్, నాయిని రాయన్న, కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు రామ్‌రెడ్డి, నాగరాణి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్, సత్యనారాయణ, పహాస్ నాగభూషణం గౌడ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, మాందాపూర్ జనార్ధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గొండ కృష్ణ, మహేందర్ రెడ్డి, పెద్ద శ్రీశైలం, నరేష్, నర్సాగౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేను పాదర్శకంగా నిర్వహించాలి

కొల్చారం, నవంబరు 4 ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దార్ మహమ్మద్ గఫార్‌మియా అన్నారు. సోమవారం కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేనిర్వహణపై ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్‌లు, మండల వనరుల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వేను పార దర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దార్ మహ మ్మద్ గఫార్ మియాలు సూచించారు. కార్యక్రమంలో ఉప తహశీల్దార్ నాగవర్ధన్, ఉపాధి హామీ ఏపీవో మైపాల్ రెడ్డి, సీఆర్‌పీ చౌరిగారి సాయికుమార్, ఆపరేటర్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు వెళ్లిన మోడల్ స్కూల్ విద్యార్థి

కోహెడ, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగసముద్రాల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవ త్సరం చదువుతున్న బి.వినీల్‌గౌడ్ జాతీయస్థాయి క్రీడపోటీలలో పాల్గొనడా నికి సోమవారం బయలుదేరి వెళ్లాడాని ప్రిన్సిపల్ ఏ.నర్సింలు సోమవారం తెలిపారు. ఈనెల 7 నుంచి 11 వరకు నిర్వహించే 68వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జూడో పోటీలు జమ్మూకశ్మీర్‌లోని ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. జూడో పోటీలకు ఎంపికైనా వినీల్‌గౌడ్ జమ్మూకశ్మీర్ వెళ్లాడని తెలిపారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 4, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని భారతీయ జనతా పార్టీ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు దమ్మయ్యగారి భానుచందర్ అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ రామాయంపేట శాఖ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి వద్ద ఉన్న ఐకెపి సెంటర్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి చేతికొచ్చిన ధాన్యాన్ని దాదాపు నెలరోజుల నుండి ఆరబెడుతున్న, వర్షానికి తడిసిపోతుందని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా రైతులు పడుతున్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్‌గౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బక్కన్నగారి యాదగిరి, బిజేవైఎం అధ్యక్షులు పోచమ్మల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు మేలు

-ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మర్కుక్, నవంబరు 4 (ప్రభాతవార్త): కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చేబర్తి, వర్ధరాజ్‌పూర్ గ్రామాల్లో జగదేవ్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఆలేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే రైతులు వ్యవసాయాన్ని పండుగలా జరుపుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రుణమాఫీ, రైతు భరోసా కల్పిస్తామని అర్హులైన రైతులకు నేటికీ రుణమాఫీ వందశాతం జరగలేదని, రైతుభరోసా ఇవ్వము అని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఏఓ నాగేందర్‌రెడ్డి, పిఏసిఎస్ సీఈఓ రాములు, మాజీ సర్పంచులు అశోక్, మాధవిరాజిరెడ్డి, ప్రవీణ్, నాయకులు బాల్‌నర్సయ్య, రాములుగౌడ్, రాజిరెడ్డి, మల్లేశం, కార్యదర్శి సిద్దేశ్వర్, పిఏసిఎస్ సీఈఓ రాములు, డైరెక్టర్, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్‌ఒసి అందజేత

నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం బాధితులకు లక్ష రూపాయిల ఎల్‌ఒసిని ఆ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి అందజేశారు. కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకగౌని పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ చికిత్స నిమిత్తం ఒక లక్ష రూపాయిల ఎల్‌ఒసి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, నాయకులు కుమ్మరి నాగేశ్, సుధీర్‌గౌడ్, హరీష్‌వర్ధన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ శిబిరం

నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త: నర్సాపూర్ సమీపంలోని బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఆధ్వర్యంలో అటాల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు కొనసాగనుంది. ఈ శిక్షణ కార్యక్రమం బివిఆర్‌ఐటి కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఈ నెల 4 నుండి 9 వరకు కొనసాగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో కంప్యూటేషన్ ఫ్లూయిడ్ డైనమిక్స్ బేసిక్స్ అండ్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ అనే అంశంపై సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం మొదటి రోజున ముఖ్య అతిథిగా బిర్లా ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పిలాని హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ జీవన్‌జైడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎఫ్‌డి అనే సాధనం అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇది నేర్చుకోవటం వల్ల మెకానికల్, కెమికల్, ఫార్మా విభాగాలలోని విద్యార్థులకు అనేక ఉద్యోగావకాశాలు వస్తాయని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబేలు మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రోగ్రామ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ వరుణ్, కోఆర్డినేటర్స్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, డాక్టర్ పద్మారావు, వివిధ విభాగాధిపతులు, మేనేజర్ బాపిరాజు, ఎఒలు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు తగదు

మాజీ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్నయాదవ్

పూడూరు, నవంబరు 4, ప్రభాతవార్త : శాంతియుతంగా నిరసనను చేయదలచిన తమను అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్రప్రభుత్వం దిగాలుకోరు తనానికి నిదర్శనంగా పరిగణించవచ్చని దేవనోనిగూడ మాజీ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర మాజీ సర్పంచులు సోమవారం హైద్రాబాద్‌లో శాంతియుత నిరసనకు పిలుపునివ్వగా, చెన్‌గోముల్ పోలీసులు పూడూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరళించారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ తమను అక్రమంగా ఇళ్లవద్దనే అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌ను తరళించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గత ఎడాది కాలంగా తాము చేసిన పనుల బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోక పోవడంతో అప్పుల బాధలకు తాళలేక కొందరు మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమ పదవికాలం పూర్తిఅయ్యి సూమారు పదినెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు చెలించకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడంలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తమ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చంచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, మండల నాయకులు లక్కం సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, ఖదీర్, వీరన్న, దనుంజయ పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహా... నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త: నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్వరలో ఐసియూ, ఎన్‌డిసి అత్యవసర వైద్య శాఖ ట్రామా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. సోమవారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 5 పడకల సామర్థ్యంతో 50 లక్షల రూపాయల వ్యయంతో 22 మంది డయాలసిస్ రోగులకు లబ్ది చేకూరేలాగా నూతన డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎమ్మెల్యే సునీతారెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ పేదలకు వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ మేరకు నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక కమ్యూనిటి హెల్త్ సెంటర్ ఉన్నాయని తెలిపారు. నర్సాపూర్ పట్టణం అన్నింటికి మధ్యలో ఉందని ఇందులో కౌడిపల్లి కూడ కలిపి మొత్తం సుమారు 2 లక్షల మంది జానాభా ఉందన్నారు. అంతేగాకుండా మెదక్ ఆసుపత్రిలో సుమారు 100 మందికిపైగా డయాలసిస్ రోగులు చికిత్సలు పొందుతున్నారని తెలిపారు. కాగా, ఈ 100 మంది రోగుల్లో 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజకవర్గంలోని మొత్తం డయాలసిస్ రోగులు 22మంది ఉండగా, ఇందులో నర్సాపూర్‌లో 7 మంది, కౌడిపల్లిలో 5 మంది, కొల్చారంలో 10 మంది రోగులు ఉన్నట్లు తెలిపారు. వీరికి వైద్యులు వారానికి 3 సార్లు 14 మంది రోగులకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆ రోగులే కాకుండా సంగారెడ్డి జిల్లా, నిమ్స్ హైద్రాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరి కొంతమంది రోగులు చికిత్సలు పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసియు, ఎన్‌డిసి అత్యవసర చికిత్స విభాగాల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై నూతన పాలసీని అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మహ్మద్‌నగర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి అటు తర్వాత కౌడిపల్లి మండలానికి వెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహి మొద్దీన్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, సత్యంగౌడ్, మాజీ జడ్‌పిటిసి బాబ్య నాయక్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, బాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌గుప్త, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, మండల అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, రషీద్, అజ్మత్, మల్లేష్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, ఆసుపత్రి డాక్టర్లు, కౌన్సిలర్‌లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

-ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీలక్ష్మి

గజ్వేల్ టౌన్, నవంబరు 4 (ప్రభాతవార్త): పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కొడకండ్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసే కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. గాలికుంటు వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే క్రమంలో ప్రభుత్వం అవగాహన పరుస్తూ ఉచితంగా నివారణ టీకా కార్యక్రమం చేపట్టినట్లు స్పష్టం చేశారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగనుండగా, గాలికుంటు వ్యాధి ఆప్తస్ అనే వైరస్‌తో వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధి ఒక పశువు నుండి మరొక పశువుకు గాలి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులకు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు కావడంతో పశువు బలహీనపడి మేత మేయక పోవడం, పాల దిగుబడి, ప్రత్యుత్పత్తి తగ్గడం, గర్భస్రావం కావడం, ఎద్దులలో పనిచేసే సామర్థ్యం తగ్గడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా ప్రతి 6 నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు క్రమం తప్పకుండా పశువులకు వేయించాలని తెలిపారు. కొడకండ్లలో 159 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసినట్లు గజ్వేల్ పశు వైద్యాధికారి రమేష్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగాటం పశువైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి సేవలందించగా సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కొండల్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌బాబు, విఎల్‌ఓ సంజీవ్, కిరణ్, శంకర్, గోపాలమిత్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

బొంరాస్‌పేట్, నవంబరు4, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అధ్వర్యంలో ఈ నెల 5వ తేదిన తమ డిఏ,పిఆర్‌సీ పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ నిర్వహిస్తూన్న ఛలో వికారాబాద్ ధర్నా కార్యక్రమంను బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యాక్షులు బాకారం మల్లయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ కుటుంబ సభ్యులు,అభిమానులు,క్రియాశీల సభ్యులు ధర్నా కార్యక్రమంకు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కరాని,మనలోని ఐక్యతను చాటి ప్రభుత్వం ద్వార మన సమస్యలను పరిష్కరించుకునే దిశగా అందరం కదులుదాం అని ఈ కార్యక్రమంను విజయవంతం చేద్దామని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తపస్ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 04) : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరి బస్వం, ముబారక్ అలీఖాన్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, చెన్నప్ప, సందీప్, రాము, వార్డు ఇంచార్జి మాధవులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సీతారాం నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్



సీతారాం నాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త,నవంబరు 04 : ఫరూఖ్‌నగర్ మండలం కొంగగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ అనారోగ్యానికి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి సీతారాం నాయక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యులకు సూచించారు.

ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు

పరిగి నవంబరు 4 ప్రభాతవార్త : పరిగి పట్టణంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిజెపితోనే దేశాభివృద్ధి, దేశ ప్రగతి ఉందని, దేశంలోని యువత బీజేపీతోనే ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఇన్చార్జ్ భాను ప్రకాష్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, ఓబిసి మోర్చ ప్రధాన కార్య దర్శి కుందేల శ్రీశైలం, జిల్లా కార్యదర్శి పెంటయ్యగుప్తా, పరిగి టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ టీ విజయ్ కుమార్, ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షులు టీవి నరసింహులు, పాల్గొన్నారు .

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

-బిఆర్‌ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు రవిగౌడ్

బొంరాస్‌పేట్, నవంబరు4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడాన్ని బొంరాస్‌పేట్ మండల బిఆర్‌ఎస్ బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్ ఖండిస్తున్నమని అన్నారు. మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని గత సంవత్సరం నుండి ప్రభుత్వాని అడిగిన కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని సర్పంచ్‌ల కుటుంబాలు రోడ్డున పడేదాక ప్రభుత్వం స్పందించదా అన్నారు. శాంతియుతంగా నిరసనకు పిలుపునిచ్చిన వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని అయన ప్రశ్నించారు. పల్లెప్రగతి పేరుతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంకు ఈ ప్రభుత్వం తూట్లు పొడిచి నిధులను విడుదల చేయకుండా నిలుపు దల చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు అరెస్టులపర్వం కొనసాగుతుందని, రైతులు పండించిన వరిపంటను కొనుగోలు చేయాడానికి ఇప్పటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యాంటీలను అమలు చేయడంలేదని రైతులకు రైతుబంధు,రుణమాఫీ కాక పోవడంతో రోడ్డేక్కే పరిస్థితి ఏర్పాడిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కరం కోసం ఎప్పుడు ప్రజలకు మద్ధతుగా ఉంటుందని వారు ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు బయపడేదిలేదని అన్నారు. మాజీ సర్పంచ్‌లు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న నాయకులు

కొడంగల్, నవంబరు 4, ప్రభాతవార్త : కొడంగల్ పిఏసీఎస్ చైర్మన్ శివ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ అధ్వర్యంలో కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లలోనే రైతులకు మద్ధతు ధర లభిస్తుందని, దళారులను నమ్మొద్దని రైతులు నష్టపోవద్దని వారు సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దొడ్డు రకం వడ్లకు ఎగ్రేడ్ రకం 2320 రూపాయలు, బిగ్రేడ్ ధర 2300 రూపాయాలు సన్న వడ్లను కూడ కొనుగోలు చేయడం జరుగుతుందని వారి తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం అదనంగా ఐదువందల రూపాయాల బోనస్ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. విఓఎలు, అధ్యక్షుంలు లక్ష్మమ్మ, ఎపిఎం వెంకన్న, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నూతన టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుకు

శుభాకాంక్షలు తెలిపిన రాఘవేందర్ గౌడ్ రితేష్‌గౌడ్,

మొయినాబాద్, నవంబరు,04, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మెన్‌గా బి.ఆర్ నాయుడును ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి నార చెంద్రబాబునాయుడు నియమించారు, టిటిడి చైర్మెన్‌గా ఎన్నికైన బి.ఆర్ నాయుడును మొయినాబాద్ మండలానికి చెందిన సినియర్ రిపోర్టర్ చేగూరి రాఘవేందర్ గౌడ్, జూనియర్ ఆర్స్ రైడింగ్ గోల్డ్ మెడలీస్ట్ రితేష్ గౌడ్ హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మాణించి ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, బి.ఆర్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రత్యేకంగా నేను సమాజంలో చేసిన సేవలను గుర్తించి నాకు ఇంత పెద్ద బాద్యతలను ఇచ్చిన ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, సాక్షాత్తు భగవంతుని సేవ చేసే ఆదృష్టం ఎన్నో జన్మలకు సరిపడే పుణ్యమని, తిరుమల తిరుపతి దేవస్థాన అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తామన్నారు, ఈ సందర్భంగా సినియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు, లేరని, ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ప్రభుత్వవ టి.టి.డి చైర్మెన్‌గా సరైన వక్తికే బాధ్యతలు ఇచ్చారన్ని, బి.ఆర్ నాయుడిని చెర్మెన్‌గా నియమించిన నిర్ణయం పట్ల రెండు తెలుగు రాష్ట్రలో ప్రజలు, ప్రత్యేకంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు, బి.ఆర్ నాయుడు ప్రజలకు చేసిన సేవలకు, ఆయన మంచితనానికి మెచ్చి ఆ భగవంతుడే అలాంటి వ్యక్తి సేవలు టిటిడికి ఎంతో అవసరమని సాక్ష్యాత్తు ఆ భగవంతుడే ఆయనను ఎంచుకున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలో సీనియర్‌లకు ప్రాధాన్యతనివ్వాలి

విలేకరులతో మాట్లాడుతున్న దావ ధనంజయ్య, ఎంఏ ఖలీల్

ఆమనగల్లు,నవంబరు 04, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం కొరకు ఏర్పాటు చేస్తున్న కమిటీలో పార్టీకీ విశేషంగా సేవలందిస్తున్న సీనియర్ క్యాడర్‌లకు సముచిత స్థానం కల్పించాలని కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు దావ ధనంజయ్య, బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్ వాపోయారు. పార్టీ సీనియర్ క్యాడర్‌లను ఇందిరమ్మ కమిటీలకు వినియోగించుకుంటే పార్టీకీ, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక సమావేశమై మండలంలో ఇందిరమ్మ కమిటీ నియామకాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీకి నిస్వార్థంతో పనిచేస్తున్న సీనియర్‌లు సరైన గుర్తింపుకు నోచుకోలేకపోతున్నందుకు బాధగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కమిటీలో సీనియర్‌లకువిస్మరించడం శోచనీయమని, మరొక్కసారి ఆలోచించి సీనియర్ నాయకులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ముందుకు రఫీ, యాకూబ్, మల్లేశ

స్వాతి జిన్నింగ్ మిల్లులో సిసిఐ కే ంద్రాన్ని ప్రారంభిస్తున అదనపు

సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

కొండపాక, నవంబరు 4, ప్రభాతవార్త : పత్తి రైతులు దళారులను అశ్రయించకుండా నేరుగా సిసిఐ కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పోందాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ సూచించారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతి జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దే ఆరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 శాతంలోపు ఉండేలా చూసుకోవాలన్నారు. 8 శాతం తేమ ఉంటే రూ॥ 7521 ప్రభుత్వ ం మద్దతు ధర చేల్లిస్తుందన్నారు. పత్తి కొనుగోలు వివరాలు తెలుసుకొనుటకు 8897281111 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. పత్తిని అమ్మకానికి తెచ్చే రైతులు పట్టదారు పాసు పుస్తకం, అకౌంట్ బుక్, అధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకురావాలన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త : రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించేందుకు ఏర్పాటుచేసే కొనుగోలు సెంటర్లపై ప్రభుత్వానికి పట్టింపులేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శ రాములు మండిపడ్డారు.సోమవారం మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్లే ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని విమర్శించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

ఇంటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: తహసీల్దార్

మాట్లాడుతున్న తహసీల్దార్ మధుసదన్

ధూల్‌మిట్ట, నవంబరు 4,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న సమగ్ర ఇంటి సర్వేలో పాల్గొనే అధికారులకు సోమవారం ధూళ్‌మిట్ట లోని రైతువేదికలో తహసీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో అధికారులు తప్పులు లేకుండా పకడ్బందీగా చూసుకోవాలని సూచించారు. సర్వే సమయంలో ప్రతి అధికారి కుటుంబంలో ఉండే ప్రతీ ఒక్కరి వివరాలతోపాటు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు వరం ఉచిత చేపపిల్లల పంపిణీ

చెరువులో చేపలు వదులుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త : మత్స్యకారులకు వరం ఉచిత చేపపిల్లల పంపిణీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వార మత్స్యకారులకు ఉచితంగా వచ్చిన రూ 1లక్ష 50వేల విలువ చేసే చేపపిల్లలు పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో వొదిలారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు లావణ్యసది, కల్పన శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, మత్స్య సహకార సంఘంనాయకులు సురేష్, పెండ్యాల ఐలయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాలస్వామి

మిరుదొడ్డి, నవంబరు 4, ప్రభాతవార్త : దేశ భవిష్యత్ కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని..రానున్న రోజుల్లో కమ్యూనిస్టులకు పూర్వవైభవం రావడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్‌లు అన్నారు. సిపిఎం పార్టీ మండల శాఖ 6వ మహాసభలను సిపిఎం శాఖ కార్యదర్శి ఇదారి క్రాంతి,పార బాలపోశయ్య, సత్యనారాయణల అధ్యక్షతన సోమవారం రుద్రారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు పెద్ద పీట వేస్తూ పేదలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు దళితులు, గిరిజనులు, పేదలు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరుగిపోతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ప్రభుత్వాలు స్పందించి ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, క్రాంతి, బాలపోశయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, స్వామి, నాగరాజు, నాంపల్లి శ్రీనివాస్, షఫీ, షాదుల్, అమృత. రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచులు

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త): సర్పంచుల పదవీకాలం పూర్తయి 11నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు గ్రామంలో అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవం సిగ్గుచేటని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమానపర్చడమే అన్నారు. సర్పంచుల బిల్లులుచెల్లించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నంచేస్తున్న సర్పంచులను అరెస్ట్ చేయడం సరైందికాదన్నారు.

ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు సర్పంచులపై ప్రేమ ఒలకబోసి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచు లను చిన్నచూపు చూడడం సిగ్గుచేటన్నారు. ప్రభు త్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నంచేస్తున్న సర్పంచులను అక్రమంగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్ల లో నిర్బందించడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచుల పదవికాలం పూర్తయి 11నెలలు గడిచినా ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువడానికి వెళ్తున్న గజ్వేల్ మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో బయ్యారం, దాతర్‌పల్లి, అక్కారం,అనంతరావుపల్లి, ర్యాగట్లపల్లి, కోమటిబండ, బంగ్లావెంకటాపూర్ మాజీ సర్పంచులు ఉన్నారు.

బిల్లులు చెల్లించమంటే అరెస్టు చేస్తారా...!?

మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4,ప్రభాతవార్త

తాము గ్రామాలకు ప్రథమ పౌరులుగా ఎన్నికై గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వం బిల్లుల విషయంలో మాట్లాడకుండా పోలీసులతో వారిని అరెస్ట్ చేయించడాన్ని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం మధన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. అరెస్ట్ అయిన సర్పంచ్‌లతో కలసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు సెక్రటరేట్‌కు వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకుంటే తాము అభివృద్ధి కోసం చేసిన అప్పులు ఎవరు కడతారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అరెస్టయినవారిలో మాజీ సర్పం చ్‌లు తోడేటి రమేష్, బత్తుల శ్రీనివాస్, బత్తుల మల్లయ్య, సంపత్, గీకురు వెంకటేశం, జనార్ధన్ ఉన్నారు.

బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు అక్కన్నపేట మాజీ సర్పంచ్‌లు

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌ల ఫోరం పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన అక్కన్నపేట మండల మాజీ సర్పంచ్‌లను సిద్దిపేట నుండి హైదరాబాద్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై పోలీసులు అరెస్టుచేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన బిల్లులు అడిగితే అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్ట్ అయిన వారిలో అక్కన్నపేట మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

ఆర్చరీ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేలా కృషి చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త): సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ క్రీడల రాష్ట్ర స్థాయి అధ్యక్షునిగా గ్రామీణ ప్రాంతానికి చెందిన న్యాయవాది టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజుకు దక్కడం గజ్వేల్‌కే గర్వకారణమని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరు సుధాకర్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పేర్కొన్నారు.ఆదివారం గజ్వేల్ పట్టణంలో టివైఆర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన అభినందన సభలో వారు ప్రసంగించారు. ప్రధాన క్రీడల్లో ఆర్చరీ క్రీడ ఒకటని, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ క్రీడను గ్రామీణ స్థాయిలో విస్తరింపజేసేందుకు తలకొక్కుల రాజు కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు ఈ క్రీడ విస్తరింపజేస్తారని నమ్మకం కుదిరిందన్నారు. గ్రామీణ ప్రాంత ఆర్చరీ క్రీడాకారులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా మారిన క్రీడ న్యాయవాది రాజు అధ్యక్షుడు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ క్రీడ బలోపేతం కావడం ఖాయమన్నారు. అనంతరం ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తలకొక్కుల రాజు మాట్లాడుతూ గజ్వేల్‌లో విలు విద్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయిలో ఆర్చరీ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఒలంపిక్ క్రీడల్లో దీపిక కుమారి, లింభారాం వంటి క్రీడాకారులు ప్రతిభ చాటి దేశానికి మంచి పేరు తెచ్చినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్చరీ అధ్యక్ష పదవి దక్కడం మరింత బాధ్యత పెంచిందని, గజ్వేల్ ప్రాంత క్రీడాకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అద్భుత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాని పేర్కొన్నారు.



తలకొక్కుల రాజును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత మాస్టర్ జీ, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, గోపాల్‌రెడ్డి, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, ఐఎంఏ నాయకులు డాక్టర్ లింగం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండరి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్యనారాయణ, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, గుండు లక్ష్మణ్, గుండు మల్లేశం, కార్యక్రమ నిర్వాహకులు రమణాకర్, శివసాగర్, ప్రవీణ్, సాదక్‌పాషా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

వెల్దుర్తి, నవంబరు 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాలలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, సీఈవో సిద్ధయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసోపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు

వెల్దుర్తి, నవంబరు 4 ప్రభాతవార్త: మండలంలోని తాజా మాజీ సర్పంచులు గతంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అందుకు గాను సోమవారం హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమం ఉండగా, ఆ కార్యక్రమానికి వెళ్లకుండా తాజా మాజీ సర్పంచులు మల్లేశం గౌడ్, శంకర్ రెడ్డి, కృష్ణలను ముందుస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వారి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

మాజీ సర్పంచ్‌లను అరెస్టు అప్రజాస్వామికం

చిన్నకోడూరు, నవంబరు 4, ప్రభాతవార్త : ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సర్పంచ్‌లకు ఇచ్చిన మాటను మర్చిపోయి వారు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండా అడుగుదామని హైదారాబాద్‌కు వెళ్తే అక్రమంగా అరెస్టులు చేయించడం సరికాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌లు, కొండం రవీందర్‌రెడ్డిలు ప్రభుత్వం పై విరుచకపడ్డారు. సోమవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సిఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు. అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తే నేటీకి బిల్లులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్‌ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని హెచ్చరించారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి : బిజెపి

చిన్నకోడూరు, నవంబరు 4, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుందని బిజెపి మండల అధికార ప్రతినిధి ఏనుగుల సాయికిరణ్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.అర్హులైన రైతులలో సగానికి మాత్రమే రైతు రుణ మాఫీ జరిగిందని అర్హులైన ప్రతి రైతుకు రుణామాఫీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దుతు ధర అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రజల పక్షణ పోరాటం చేస్తామన్నారు.

కార్తీక మాస ఉత్సవాలను ప్రారంభించిన అడెల్లి రవీందర్

అమీన్‌పూర్, నవంబరు 4 ప్రభాతవార్త: కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు తెల్లవారు జాము నుండి శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీభ్రమరాంబ సహిత శంబులింగేశ్వర స్వామి దేవస్థానం బీరంగూడలో కార్తీక మాస ఉత్సవాలు ఆకాశ జ్యోతిని వెలిగించి ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆలయ ధర్మకర్త అడెల్లి రవీందర్, ప్రధాన అర్చకులు శ్రవణ్ పంతులు. కార్తీక సోమవారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తెల్లవారు జాము నుంచే విచ్చేసి ప్రత్యేక పూజలతో పాటు ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారికి రుద్రాభిషేకం, అభిషేకాలు నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ పెద్దఎత్తున భక్తులు విచ్చేసి దర్శనం చేసుకోవడంతో వారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Harijan Yesaiah R/o. H.No. 1-85/5, Sathagaon Vlg, Narayankhed Mdl, Sangareddy Dist. I have Changed My Name As "PUPPALA ESAIAH" S/o. Puppala Narsaiah.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మాట్లాడుతున్న ఆర్‌డివో

సమగ్ర ఇంటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను అధికారులు పకడ్బందీగా చేయాలని ఆర్డీవో రాంమూర్తి అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని సమీకృత భవన సముదాయ కార్యాలయంలో నిర్వహించనున్న సర్వేలో పాల్గొనే అన్నిశాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేల గురించి అధికారులు అందరు అవగాహన కలిగి ఉండాలని, సర్వేలో వారు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త : మండలంలోని పుల్ నాయక్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన(పిఎసిఎస్) సింగిల్‌విండో డైరెక్టర్ భూక్య తిరుపతినాయక్ టై, బెల్ట్, ఐడి కార్డులు, భూక్య సంపత్ నాయక్‌లు స్టేషనరీలను ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్‌తో ఆధ్వర్యంలో సోమవారం వితరణ చేశారు.ఈ సందర్భంగా శివప్రసాద్ విద్యార్థులకు సొంత కర్చులతో టై,బెల్ట్,ఐడి కార్డులతో పాటు స్టేషనరీ అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ భాగస్వామ్యం ద్వారానే ప్రభుత్వ పాఠశాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు పాల్గొన్నారు.

కాస్మొటిక్ చార్జీల పెంపుపై విద్యార్థుల సంబరాలు

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టీ, బిసి, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం పట్ల సంబరాలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రిన్సిపాల్ సత్యలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి కేక్ కట్‌చేసి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే చార్జీలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకుల సొసైటి కార్యదర్శులకు ప్రిన్సిపాల్ వీణచందన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు వల్లపు రాజు, భూక్య పరోజన,ఎండి హస్సన్, బిక్యానాయక్, అనిల్‌గౌడ్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ సస్పెన్షన్ ఎత్తివేయాలి

-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త): తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ గ్రామంలో విత్తనాల ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా, రైతులకు అండగా నిలబడి నిరాహారదీక్షలో పాల్గొన్నాడని విజయ్‌కుమార్‌ను సస్పెండ్ చేయడం హాస్యాస్పదమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం టిపిటిఎఫ్ పనిచేస్తుందన్నారు. విజయ్‌కుమార్ పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

కెసిఆర్, హరీష్‌రావు చేసిన తప్పులు కాంగ్రెస్‌కు అంటగట్టడం సిగ్గుచేటు : సర్దార్‌ఖాన్

గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త): పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్, హరీష్‌రావులు చేసిన పాపాలు అన్నింటినీ కాంగ్రెస్‌కు అంటగడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ ఆరోపించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మామ కెసిఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించిన ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటినీ సిఎం రేవంత్‌రెడ్డిపై వేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు.గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా ఆ మంచి పనులను బిఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవ చేశారు. గతంలో అప్పులపాలై కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని, ఇప్పటికైనా ప్రతిపక్షనాయకులు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. అలాగే అవసరమున్న ప్రతిచోటా ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు జ

కాస్మెటిక్ చార్జీల పెంపుతో విద్యార్థుల సంబరాలు

కాస్మెటిక్ చార్జీలు పెంచడం పట్ల సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

మనూర్, నవంబరు 4, ప్రభాతవార్త: వసతి గృహం విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హాస్టల్ విద్యార్థులు ఆనందం వ్యక్తంచేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు, వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డితో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వార్డెన్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ప్రణాళికాబద్ధంగా విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం

మనూర్, నవంబరు 4, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరిస్తున్నామని తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వెంకటస్వామి మాట్లాడుతూ మండల ప్రజలు తమ సమస్యలను కేవలం ప్రజావాణిలోనే దరఖాస్తు చేసుకోకుండా నిత్యం తమ దృష్టికి తీసుకువస్తే, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. రెవిన్యూకార్యాలయంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు.

కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండి



దేవాలయ భూములను కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న చేర్యాల గ్రామస్థులు

కంది, నవంబరు 4, ప్రభాతవార్త: దేవాలయ భూములను కబ్జా చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ, సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని చేర్యాల గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు జె.అమృతప్ప, ఎ.సాయికుమర్, సిహెచ్.మల్లేశం, జె.రాములు, బి.విష్ణు, ఫోరం అధ్యక్షులు శ్రీధర్ మహేంద్రలు మాట్లాడుతూ, గ్రామంలోని సర్వే నంబర్ 440లో 7 గుంటల భూమిలోని మహాదేవుని శివాలయం పక్కనే గల పట్టా భూమిలో వెంచర్ చేశారని, ఆలయం భూమిలో చదును చేస్తూ, నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయ భూమిని కబ్జాచేస్తున్న అక్రమార్కులకు రాజకీయపార్టీల నాయకుల అండతో పాటు పంచాయితీ సిబ్బంది సహకారం ఉందని విచారం వ్యక్తం చేశారు. ఆలయ భూమిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను తొలగించి ఆలయ భూమి కబ్జా కాకుండా, అక్రమార్కులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

ఎస్ఐ కోటేశ్వరరావును సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

మనూర్, నవంబరు 4, ప్రభాతవార్త: మనూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావును సోమవారం బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని ఠాణాలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు నాగప్ప మాలిపటేల్, సుధాకర్, నర్సింలు, అశోక్‌రెడ్డి, మల్లేష్, మనాన్, సంజీవు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

అవార్డు అందుకున్న విద్యార్థి హర్షవర్ధన్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొండపాక, నవంబర్ 4, ప్రభాతవార్త: పుస్తక పఠనం అలవర్చుకుంటే మంచి వక్తగా మారడంతో పాటు, మంచి కల్పనాశక్తి అలవడుతుందని హెచ్ఎం విఠల్ నాయక్ అన్నారు. బాల సాహిత్య పీఠం అవార్డు అందుకున్న విద్యార్థి హర్షవర్ధన్‌కు సోమవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మాచిరాల బాల సాహిత్య పీఠం వారు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన బాలల కథల పోటీల్లో బాల సాహిత్య పీఠం అవార్డును కొండపాక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అవార్డుతోపాటు నగదు పురస్కారాన్ని అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థి రచనాశైలిని అభినందించారని అయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందంతో పాటు ఎఎపిసి చైర్మన్ యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని పూసల్‌పాడ్ గ్రామ శివారులో విజయ పత్తి మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు గండేరావు పాటిల్, అనిల్ పాటిల్, సంజీవ్ పాటిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, సచిన్ పాటిల్, సంతోష్ కుమార్, డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించిన దృశ్యం

పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త: పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మాజీ సర్పంచ్‌లు హైద్రాబాద్ తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ..గతంలో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, బిల్లులు రాక అప్పులబారిన పడ్డామని ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుతంగా సమస్యలను పరిష్కరించాలని కోరితే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, మల్లేశం, నాయకులు బాబాగౌడ్, దుర్గయ్య, వెంకట్‌రెడ్డి, మహేందర్‌లు డిమాండ్ చేశారు.

వెంటనే బిల్లులు చెల్లించాలి..

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా తమను అక్రమంగా అరెస్టులు చేయడం తగదని మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్నాథం విచారం వ్యక్తం చేశారు. హైద్రాబాద్‌కు పెండింగ్ బిల్లుల కొరకు వెళుతున్న క్రమంలో తనను కొండాపూర్‌లోని తన స్వగృహంలో పోలీసులు అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీసు ఠాణాకు తరలించారని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ అరెస్టులు తగదు

పోలీసు ఠాణాలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు

న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామాభివృద్ధికి చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి జెట్గొండ మారుతి డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి బయలెక్కిన రవికుమార్, జెట్గొండ మారుతిలను హుడ్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని హుడ్నూర్ ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా రవికుమార్, జెట్గొండ మారుతిలు మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులైన వారు సర్పంచ్‌లుగా సేవలు అందించి రావాల్సిన బిల్లుల కొరకు వెంపర్లాడుతూ ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళుతుంటే అరెస్టులు చేయడం తగునా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రవికుమార్, జెట్గొండ మారుతిలు డిమాండ్ చేశారు.

అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కంగ్టి, మనూర్, నాగల్‌గిద్ద మండలాలకు చెందిన 79 మందికి కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు, 16 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయలబ్ది కొరకు కాంగ్రెస్ వారికి సంక్షేమ పథకాలు అందకుండా కాల యాపన చేస్తూ ఇబ్బందులకు గురిచేసిందని, కాంగ్రెస్ హయాంలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. వివాహం జరిగిన 6 నెలల్లోపు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్, గుండేరావు పాటిల్, ప్రభాకర్‌రెడ్డి, అనిల్, అంజిరెడ్డి, దొండేరావు పాటిల్, పండరి నాథ్, యాదవ్, జ్ఞానేశ్వర్ పాటిల్, పల్లవి పరశురాం, మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అఖిలేష్‌రెడ్డి, ఆకాశ్‌రావు పాటిల్, కురుమ రాజు, సంతోష్ కుమార్, బబి హనుమంతు, కూర్తే శ్రీనివాస్‌రెడ్డి, దేవదాస్, లబ్దిదారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

జిన్నింగు మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి

జోగిపేట, నవంబర్ 04, ప్రభాతవార్త: అందోలు మండల పరిధిలోని జిన్నింగు మిల్లులలో పత్తి కొనుగోలును జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి ప్రారంభించారు. మండల పరిధిలోని రామక్రిష్ణ జిన్నింగు మిల్లు, కోదండ రామ జిన్నింగు మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పండించిన రైతులు పత్తిని సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. దళారులకు అమ్మి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతుధర లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటి ఛైర్మెన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, అందోలు ఆర్డీవో పాండు, తహశీల్దారు విష్ణుసాగర్, జోగిపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన ఎన్యుమరేటర్లకు అవగహన

కొండపాక, నవంబర్ 4, ప్రభాతవార్త: కొండపాక మండల కేంద్రంలో సోమవారం సామాజిక ఇంటింటి కుల, ఆర్థిక గణన సర్వే ఎన్యుమరేటర్లకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ నాయక్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డిలు ఎన్యుమరేటర్లకు సర్వేపై అవగహన కల్పించారు. త్వరలో చేపట్టనున్న సర్వేలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పలురకాల సూచనలు, సలహాలను ఇచ్చారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా ఇంటి సభ్యులను వివరాలు అడిగి నమోదు చేయాలని సూచించారు.

మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం సిగ్గు చేటు



ఎమ్మెల్యేలను అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచిన దృశ్యం

కొండపాక. నవంబర్ 4, ప్రభాతవార్త: పెండింగ్ బిల్లులు అడిగిన మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని మంగోల్ తాజా మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం సర్పంచ్‌ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను తిరుమలగిరి పోలీసులను అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాట్లాడే స్వేచ్ఛలేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేతి నుండి డబ్బులు పెట్టి పనులు చేసి బిల్లులు ఇవ్వమంటే అరెస్ట్ చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించడానికి వచ్చిన సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి, మాజీ శాసనసభ స్పీకర్‌లను కూడా పోలీసులు అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. చేసిన పనులకు బిల్లులు అడగడం తప్పా అని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఆయన వెంట సిద్ధిపేట, కరీంనగర్, సిరిసిల్ల, మంచిర్యాల జిల్లాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

జోగిపేట, నవంబర్ 04, ప్రభాతవార్త: ఇంటింట సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వేకు సంబంధించి ప్రతి కాలమ్‌ను నింపాలని అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ సూచించారు. సోమవారం జోగిపేటలోని ఎంపిడిఒ కార్యాలయంలో సర్వేకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రతలు, తదితర విషయాలపై ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్యుమరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సర్వేను అధారంగా చేసుకొని భవిష్యత్తులో సంక్షేమ పథకాలు రూపకల్పన చేయనున్నారని తెలిపారు. ఎవరెవరికి ఎలాంటి పథకాలు అమలు చేస్తే బాగుంటుందనే విషయాలు తెలియడానికి ప్రస్తుతం చేపట్టబోయే సర్వే చాలా కీలకమని అన్నారు.

ఉపాధ్యాయుల సేవలు గొప్పవి

కొండపాక, నవంబర్ 4, ప్రభాతవార్త: విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే సదుద్దేశంతో హెచ్ఎం రాజ్ బహుదూర్‌తో పాటు ఉపాధ్యాయులందరు కలిసి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించి అల్పాహారం ఏర్పాటు చేయడం అభినందనీయమని కుకునూరుపల్లి ఎంఈఒ బి.సత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తిప్పారం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల సహాయంతో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు చేపట్టిన అల్పాహార కార్యక్రమం హర్షించదగ్గ విషయమన్నారు. ఆయనతో సిఆర్‌పి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్

భారతీనగర్ డివిజన్‌లో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబరు 4, ప్రభాతవార్త: భారతీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి సోమవారం అధికారులతో కలిసి పర్యటించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్‌పరిధిలోని బొంబాయి కాలనీలో రైతు బజార్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. నిర్మాణం పనులను వేగంగా నాణ్యవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ టైల్స్, ఫుట్‌పాత్ పనులను పరిశీలించి ప్లంబింగ్, విద్యుత్ పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. కమ్యూనిటీ హాల్‌లో కిచెన్, హ్యాండ్ వాష్, టాయిలెట్స్, ప్రహరీ గోడ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. బిడిఎల్ కాలనీ, ఎల్ఐజి కాలనీ సరిహద్దులో రోడ్‌పై వాహనాలు పార్కింగ్‌తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అందుకు వెంటనే డివైడర్ పాత్ నిర్మాణం చేయాలని ఎల్ఐజి కాలనీ సొసైటీ డైరెక్టర్లు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి కార్పొరేటర్ సింధూ ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఎస్ఈ శంకర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సురేష్, నరేందర్, దివ్యతేజ, ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, డైరెక్టర్లు రాజ లింగం, శామ్యూల్, బిఆర్ఎస్ నాయకులు కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఠాణాకు మాజీ సర్పంచ్‌లు

మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసి ఠాణాకు తరలించిన దృశ్యం

జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త: గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు కోసం రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ కమిటి పిలుపు మేరకు హైద్రాబాద్ వెళుతున్న మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ తమకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ సర్పంచ్‌లు చిన్నారెడ్డి, విజయ్, అబ్రహం, కరణ్‌రాజ్, జగన్ మోహన్, రాజు, శెట్టి రాథోడ్, రమేష్, తుంకుట రాజు, పర్వేజ్‌లు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

సిర్గాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన మేత్ర బలప్ప కుమారుడి వివాహ వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు యాదవ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సా రెడ్డి, సుభాష్‌పాటిల్, వెంకట్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, జగదీష్, ప్రకాష్‌రావు, హన్మంతు, రామరావు, బాబు పటేల్, ఏసప్ప, మాణిక్, సంతోష్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై కాంగ్రెస్‌కు కరువైన చిత్తశుద్ధి

సిర్గాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త: గ్రామాల్లో నిర్వహించిన అభివృద్ధి పనుల బిల్లులు అడిగేందుకు వస్తుంటే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని భారతీయ జనతా పార్టీ నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను, రైతులను, మహిళలను మోసంచేస్తూ వస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతులకు పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయలేదని, మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం లేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమయిందని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండాలు ఎగరేయడం తథ్యమని జోస్యం చెప్పారు. ప్రజాపాలనను విస్మరించిన కాంగ్రెస్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏముఖం పెట్టుకుని పోటీచేస్తుందని ప్రశ్నించారు.

కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

జహీరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐలను వెంటనే జయచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ పిఎఫ్ విత్‌డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలనని పలు మార్లు డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించినా ఉలుకు పలుకు లేకుండా ఉండటం సరికాదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముక్తాపూర్‌లో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నాగల్‌గిద్ద, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు సేవాధ్గం ఫౌండేషన్ బాధ్యులు ఉచితంగా బ్యాగులు పంపిణీ నిర్వహించడం అభినందనీయమని పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఎస్ రేమన్ ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాల విద్యార్థులకు సేవాధ్గం ఫౌండేషన్ సభ్యులు జయశ్రీ చంద్రశేఖర్ ఆచార్య ఆధ్వర్యంలో 20 మంది నిరుపేద విద్యార్థులకు 10వేల రూపాయల విలువ గల బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాప్‌శెట్టి ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించిన జిల్లా అధికారి

ఝరాసంగం, నవంబరు 4, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా భక్తులతో నిత్యపూజలందుకుంటున్న పార్వతీదేవి సమేత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం జిల్లా బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగదీశ్వర్ దర్శించుకున్నారు. కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకుని అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా జగదీశ్వర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జగదీశ్వర్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిసి వసతి గృహం మేట్రన్ శారద, రజక సంఘం నాయకులు శివకుమార్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన

జూనియర్ కళాశాలలో మూడనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాపన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త: విద్యార్థులు మూఢ నమ్మకాలను నమ్మవద్దని, మూఢనమ్మకాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు అన్నారు. సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సైన్స్-మూఢ నమ్మకాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన ప్రతినిధి నరేష్ ప్రయోగ రూపంలో విద్యార్థులకు మూఢ నమ్మకాలపై అనుమానాలను నివృత్తి చేశారు. జీవిత లక్ష్యం ఏర్పాటుకు పలు సలహాలు, సూచనలు అందించారు. తల్లిదండ్రులు మూఢ నమ్మకాల గురించి తెలిసేలా పిల్లలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సంగన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.